మాగంటి మరణం బీఆర్ఎస్‌కు తీరని లోటు -సింగిరెడ్డి స్వర్ణలత రెడ్డి

సైదాబాద్, జూన్ 8: బీఆర్ఎస్ జూబ్లీ హిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆకాల మరణం పార్టీకి తీరనిలోటు అని సైదాబాద్ డివిజన్ మాజీ కార్పొరేటర్, మలక్‌పేట నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకులు సింగిరెడ్డి స్వర్ణలత రెడ్డి అన్నారు. సైదాబాద్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె.. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నిరంతరం పేద ప్రజల సంక్షేమం కోసం పరితపించే మాగంటి గోపీనాథ్ అనారోగ్యంతో అకాల మరణం చెందడం ఆ ప్రాంత ప్రజలకు తీవ్ర నష్టమన్నారు. మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి ఆ ప్రాంత ప్రజలకు చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. అదేవిధంగా బీఆర్ఎస్ నగర అధ్యక్షుడిగా పార్టీని బలోపేతం చేయడానికి అహర్నిశలు కృషి చేశారని అన్నారు. కార్యకర్తలు, నాయకులతో మమేకమై పార్టీ బలోపేతం చేయడానికి శక్తివంచనలేకుండా కృషి చేసిన ఆయన సేవలను కార్యకర్తలందరూ గుర్తుంచుకుంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

దళితుల సమస్యలు పరిష్కరించాలి

హిమాయత్ నగర్, జూన్ 8: దళితులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ దళిత హక్కుల పోరాట సమితి నగర కార్యదర్శి రాజ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం హిమాయత్ నగర్‌లోని సంఘం కార్యాలయం లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దళితుల హక్కులను కాలరాస్తూ వారికి దక్కాల్సిన అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందకుండా కుట్రపన్నుతున్నాయని ఆరోపించారు.దళితులు తమ హక్కు లు, చట్టాలను తెలుసుకోనంత కాలం దోపిడీకి గురికాక తప్పదన్నారు.దళితులకు రాజ్యాంగం ఎన్నో హక్కులు కల్పించినప్పటికీ.. నేటికీ వివక్ష కొనసాగుతున్నదని ఆరోపించారు. నగరంలో మూసీ పరిసర ప్రాంతాల్లో నివాసం ఉండే దళితులకు ఇండ్ల స్థలాలు ఇచ్చి ప్రభుత్వమే ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

మలక్‌పేట మహబూబ్ మాన్షన్ మార్కెట్‌లోని శ్రీ గరుడ అభయాంజనేయ స్వామి దేవాలయంలో నిర్వహించిన మహా కుంభాభిషేక మహోత్సవాల్లో భాగంగా సీతారాముల కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఉత్సవ కమిటీ చైర్మన్ వెంకటరమణ, భక్తులు

ముగిసిన మహా కుంభాభిషేక మహోత్సవాలు

మలక్ పేట, జూన్ 8: మలక్‌పేట మహబూబ్ మాన్షన్ మార్కెట్‌లోని శ్రీ గరుడ అభయ ఆంజనేయస్వామి, లక్ష్మీ గణపతి సహిత శ్రీ భవానీ శంకర సహిత నవగ్రహ నాగదేవత దేవాలయంలో మూడు రోజుల పాటు నిర్వహించిన మహా కుంభాభిషేకం (సహస్ర ఘటాభిషేకం) మహోత్సవాలు ఆదివారం ముగిశాయి. ఉత్సవ కమిటీ చైర్మన్, తెలంగాణ చాంబర్ ఆఫ్ అగ్రి ట్రేడర్స్ అధ్యక్షుడు చేగూరి వెంకటరమణ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాకుంభాభిషేక ఉత్సవాల్లో చివరి రోజు ఆదివారం ఉదయం సహస్ర 1008 కలశ ఉద్వాసన, దేవాలయ శిఖర, శ్రీ గరుడ అభయ ఆంజనేయ స్వామివారికి సహస్ర ఘటాభిషేకం, మహా కుంభాభిషేకం, బలి ప్రధానం, మహా పూర్ణాహుతి, శిఖరానికి పూర్ణాభిషేకం, సీతారాముల కల్యాణం, వేద ఆశీర్వచనం, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మి, వైస్ చైర్మన్ కోట్ల శ్రీనివాస్, అడిషనల్ డైరెక్టర్ రవికుమార్, ఫుల్ అడిషనల్ ఇన్‌చార్జి ఉన్నతశ్రేణి కార్యదర్శి చిలుక నరసింహారెడ్డి, చెకోలెకార్ శ్రీనివాస్, తదితరులు పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మలక్‌పేట్ మహబూబ్ మాన్షన్ మార్కెట్‌లోని అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను భక్తి శ్రద్ధలతో నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బబ్బిరి వివేకానంద్, ఉపాధ్యక్షులు దుగ్గ జగదీశ్‌కుమార్, మాదారం కృష్ణ, వంజరి వినోద్ కుమార్, సభ్యులు గంగా బాలాజీ, విశ్వం, తల్లం శ్రీకాంత్, అనిల్ కుమార్, నూక సంతోశ్, గందే శ్రీధర్, ప్రమోద్, సురేశ్, మైల రవికాంత్, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా జెండా ఆవిష్కరణ చేస్తున్న శేఖర్‌రెడ్డి

ప్రభుత్వ స్థలాల పరిరక్షణను కాలనీ సంక్షేమ సంఘాలు చూసుకోవాలి

మన్సూరాబాద్, జూన్ 8: ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలోని చెరువులు, కుంటలు, పార్కులు, ప్రభుత్వ స్థలాలను కొందరు కబ్జాదారులు రియల్ ఎస్టేట్ మాఫియాతో కలిసి అన్యాక్రాంతం చేస్తున్నారని ఎల్బీనగర్ నియోజకవర్గం సీపీఐ కార్యదర్శి సామిడి శేఖర్‌రెడ్డి తెలిపారు. సీపీఐ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మనసురాబాద్ డివిజన్ హయత్‌నగర్ పరిధి, శ్రీరామ్ నగర్ కాలనీలో పవనగిరి కాలనీ శాఖ మహాసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాలనీల్లోని ప్రభుత్వ స్థలాల పరిరక్షణను కాలనీ సంక్షేమ సంఘాలు చూసుకోవాలన్నారు. నిజాంకు, జాగిదారులకు, భూస్వాములకు, రజాకార్లకు వ్యతిరేకంగా సీపీఐ పోరాటం చేసిందన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసం జరిగిన తొలి, మలిదశ ఉద్యమాల్లో పార్టీ పాల్గొన్నదని తెలిపారు. పేదల హక్కులను కాపాడేందుకు పార్టీ ఎప్పుడూ ముందుంటుందని తెలిపారు. అనంతరం పార్టీ పవనగిరి శాఖ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఈ కార్యక్రమంలో నాయకులు శేష రాజుపల్లి శ్రీదేవి, కొండాపురం అరుణ, మర్రి శోభన్, బొంగు అరుణ్ కుమార్, వంశీ వర్ధన్ రెడ్డి, సుజాత, సరిత, మమత, ఉపేందర్, రాములు. రేణు క, మంజుల, తదితరులు పాల్గొన్నారు.

కాచిగూడ రైల్వే స్టేషన్‌కు లైటింగ్

అంబర్‌పేట, జూన్ 8 : కాచిగూడ రైల్వే స్టేషన్‌కు లైటింగ్ ఏర్పాటు చేశారు. రూ. 2.23 కోట్ల వ్యయంతో కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ ఫసాద్ లైటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేసింది. దీన్ని కేంద్ర మంత్రి జీ కిషన్ రెడ్డి ఈనెల 9వ తేదీన జాతికి అంకితం చేయనున్నారు. చారిత్రక కట్టడాలకు నూతన శోభను తీసుకువచ్చి ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. నిజాంల ఏలుబడిలో 1916 లో 'గోతిక్ శైలి'లో కాచిగూడ రైల్వేస్టేషన్ నిర్మాణం జరిగింది. కాచిగూడ రైల్వేస్టేషన్‌కు ఉన్న ఈ చారిత్రక నేపథ్యాన్ని నిర్మాణ శైలిని మరింత ఆకర్షణీయంగా చూపించడానికి మొత్తం 785 ఇల్యుమినేషన్ లైట్లను ఏర్పాటు చేశారు. ఇకపై ఈ లైట్ల వెలుగులో కాచిగూడ రైల్వేస్టేషన్ బిల్డింగ్ ఎంతో చూడముచ్చటగా కనిపించనుంది.

ఇంట్లో చోరీ...ఆభరణాలు అపహరణ

పీర్జాదిగూడ జూన్ 8: ఇంటి తాళాలు పగలగొట్టి విలువైన బంగారు ఆభరణాలు దొంగలించిన సంఘటన మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం... పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధి శంకర్‌నగర్‌లో నివాసం ఉంటున్న డి. సరిత గతనెల 21న కుటుంబ సభ్యులతో కలిసి జార్ఖండ్ రాష్ట్రం దేవగడ్ ప్రాంతానికి వెళ్లారు. తిరిగి శనివారం వచ్చి చూసేసరికి తాళం పగలగొట్టి ఉంది. లోపలికి వెళ్లి చూసేసరికి కబోర్డ్‌లో ఉన్న నాలుగు బంగారు గాజులు, మూడు ఉంగరాలు, ఒక గొలుసు, వెండి వస్తువులు కనిపించక పోవడంతో చోరీకి గురైనట్లు తెలుసుకున్న బాధితులు మేడిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

జనరంజని మ్యూజికల్ సంస్థ వార్షికోత్సవం

గాయనీగాయకులతో సామల రమేశ్, అరుణకుమారి, తదితరులు

రవీంద్రభారతి, జూన్ 8 : జనరంజని మ్యూజికల్ సంస్థ 3వ వార్షికోత్సవాలు ఆదివారం రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించారు. జనరంజని సర్వే సమ్మేళన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకుడు డాక్టర్ మామిడి హరికృష్ణ, సినీ దర్శకులు సామల రమేశ్, ఖాజాపాషా, గాయకులు వరికుప్పల యాదగిరి పాల్గొని జ్యోతి ప్రజ్వలనం చేసి పలువురి గాయకులకు, సంగీత దర్శకులకు, కళాకారులకు పురస్కారాలతో ఘనంగా సత్కరించారు. అరుణకుమారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ మామిడి హరికృష్ణ మాట్లాడుతూ.. జనరంజని మ్యూజికల్ సంస్థ 3 వ వార్షికోత్సవాలను నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. గాయకురాలు అరుణకుమారిని పురస్కారంతో ఘనంగా సత్కరించి అభినందించారు.

10న హిందీ ప్రచార సభ వార్షికోత్సవాలు

రవీంద్రభారతి, జూన్ 8: తెలంగాణ రాష్ట్రంతో పాటు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర తదితర రాష్ట్రాలలో హిందీ భాషాభివృద్ధికి విశేష కృ షి చేసి వేలాది మందిని అధ్యాపకులుగా తీర్చిదిద్దిన హిందీ ప్రచార సభ హైదరాబాద్ సంస్థ 90వ వార్షికోత్సవాలను నిర్వహిస్తామని హిందీ ప్ర చార సభ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి ఎస్. గైబువల్లి, అధ్యక్షుడు ప్రొఫెసర్ చంద్రదేవ్ కావడేలు ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, మంత్రి దుద్దిర్ల శ్రీధర్‌బాబు, మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్, సెంట్రల్ హిందీ డైరెక్టర్ ప్రొఫెసర్ సునీల్ బాబురావు కులకర్ణి తదితరులు హాజరవుతారన్నారు. ప్రొఫెసర సురేశ్‌పురి, గిరిధర్‌రావు, శృతికకాంత్ భారతి, డా.సుష్మాదేవి పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ విశ్రాంత ఉద్యోగి మృతి

శివరాజ్(ఫైల్)

కందుకూరు, జూన్ 8 : రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలకు గురై చికిత్స పొందుతూ విశ్రాంత ఉద్యోగి మృతి చెందాడు. ఈ సంఘటన కందుకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. పోలీసుల వివరాల ప్రకారం .. ఈనెల 27న కందుకూర్ మండల పరిధిలోని కొత్తూరు గేటు సమీపంలో రెండు బైకులు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన విశ్రాంత ఉద్యోగి కడారి శివరాజ (66)కు తీవ్ర గాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు శివరాజును హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ దవాఖానలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. ఆదివారం సాయంత్రం శివరాజ పరిస్థితి విషమించడంతో మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. ఈ మేరకు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించినట్లు పోలీసులు తెలిపారు. కేసు దర్యాప్తులో ఉన్నది.

తెలంగాణ భవన్‌కు కార్యకర్తలు తరలిరావాలి

కాప్రా, జూన్ 8: మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు కాళేశ్వరం కమిషన్ ముందు విచారణకు సోమవారం హాజరు అవుతున్న సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్లకు చెందిన బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు సోమవారం ఉదయం 10 గంటలకు తెలంగాణ భవన్‌కు రావాలని ఏఎస్‌రావునగర్‌లోని మ్మెల్యే కార్యాలయం ప్రకటనలో తెలిపింది.



శ్రీ మాత నిమిషాంభికాదేవి ఆలయంలో చండీ హోమం నిర్వహిస్తున్న పండితులు

శ్రీమాత నిమిషాంభిక ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు షురూ..

బోడుప్పల్, జూన్ 8: శ్రీ హంపీ విరూపాక్ష విద్యారణ్య మహా సంస్థానం, హంపీ పీఠం ఆధ్వర్యంలో నిత్య ఆర్జిత సేవలు అందుకుంటున్న శ్రీ మాత నిమిషాంభికాదేవి ఏకోన విశంతి 19వ వార్షిక బ్రహ్మోత్సవ వేడుకలు ఆదివారం వేద మంత్రోచ్చరణల మధ్య ప్రారంభమయ్యాయి. నిమిషాంభిక దేవి ఏకోన విశంతి 19వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మొదటి రోజు రజిత కవచంపైన స్వర్ణ తాపడం చీరతో స్వర్ణకవచాలంకృత అలంకరణలో అమ్మవారు లక్ష్మీశోభతో దేదిప్యమానంగా వెలుగు దివ్యల కాంతులతో ఉజ్జ్వలంగా ప్రకాశిస్తూ అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.

సామూహిక, ప్రత్యేక పూజలు

విఘ్నేశ్వర పూజ, ఆలయ సంప్రోక్షణ, అఖండ దీపారాధన, పుణ్యాహవాచనం, దీక్ష ధారణ, ద్వార పూజా, యాగశాల ప్రవేశం, అంకురార్పణ, ధ్వజారోహణ, వాస్తు, యోగినీ, నవగ్రహ, చతుర్వేద పారాయణాలు, సర్వతోభద్ర మంటప ఆవాహన, ప్రధాన దేవతా కలశ స్థాపన, అగ్ని స్థాపన, మూల మంత్ర హోమం మరియు భక్తులచే శ్రీ మహాలక్ష్మీ, సరస్వతి అనుగ్రహానార్థం సాముహిక చండీ హోమం, నీరాజన మంత్ర పుష్పం, తీర్థప్రసాద వితరణ చేశారు. సాయంత్రం పండితులచే అనుగ్రహ భాషణం,సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శ్రీ కామరౌతు వినోద్ కుమార్, ప్రధాన కార్యదర్శులు అశోక్ కుమార్, శ్రీనివాస్, కోశాధికారి రమేష్ , రాష్ట్ర నకాష్ సంఘం ప్రధాన కార్యదర్శి కొరిచెర్ల శ్రీనివాస్ రావు,ఆలయ ధర్మకర్తలు హిమచందర్ గౌరి శంకర్, నర్సింగ్ రావు, శ్రీనివాస్ రావు, సాయిబాబా, సతీష్, రామగిరి శ్రీకాంత్, రామకృష్ణ, చంద్రశేఖర్, మోహన్, రామకృష్ణ, శ్రీధర్, వెంకటరాజారావు, ప్రవీణ్ కుమార్, నరేష్,సత్యనారాయణ ఆలయ అర్చకులు చంద్రశేఖర్ శర్మ ,భక్తులు పాల్గొన్నారు.

ఎర్రమట్టి అమ్ముకుంటున్న రైతులపై కేసు నమోదు

శంషాబాద్ రూరల్, జూన్ 8 : ప్రభుత్వ భూముల్లో ఎర్రమట్టి అమ్ముకుంటున్న పలువురు రైతులపై రెవెన్యూ అధికారుల ఫిర్యాదుతో శంషాబాద్ రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో కేసు నమోదు చేసినట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. మండలంలోని మల్కారం, నానాజీపూర్, రాయన్నగూడ,పెద్దషాపూర్, చౌదర్‌గూడ గ్రామాల్లో ప్రభుత్వ భూముల్లో గుట్టుచప్పుడు కాకుండా ఎర్రమట్టిని అమ్ముకుంటున్నారు. దీంతో కొందరు వ్యాపారులను కొనుగోలు చేసి జేసీబీల సహాయంతో ప్రభుత్వ భూముల్లో పెద్దపెద్ద గుంతలు తీసి ఎర్రమట్టిని రాత్రికి రాత్రే వివిధ ప్రదేశాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నట్లు తెలిపారు. దీంతో ప్రభుత్వ భూముల్లో ఎర్రమట్టిని అమ్ముకుంటున్న కొందరు రైతులపై క్రిమినల్ కేసులు నమోదు చేసినట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

మైలార్‌దేవ్‌పల్లి, జూన్ 8: ప్రభుత్వ పాఠశాలల్లో విద్య నైపుణ్యాన్ని మరింత పెంచుతుందని అత్తాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు వెల్లడించారు. ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు ఆదివారం కూడా అత్తాపూర్ పరిసర ప్రాంతాల్లో అవగాహన ర్యాలీ నిర్వహించి బడీడు పిల్లలను గుర్తించి వారిని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించడం వల్ల జరిగే ఉపయోగాలను తెలియజేశారు. అధునాతన టాయిలెట్స్, మంచినీటి సౌకర్యం, పిల్లలు ఆడుకునేందుకు ప్లే గ్రౌండ్, ఆట సామగ్రి, విశాలమైన తరగతి గదు లు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు విద్యాబుద్ధులు నేర్పిస్తారని సూచించారు.

నాణ్యమైన విద్యతో పాటు మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్‌పుస్తకాలు, యూనిఫామ్‌లు సైతం ఉచితంగా అందిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రోజా రాణి, హేమలత, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

శాస్త్రీయ నృత్య కళా ప్రక్రియలు ఔషధంగా పనిచేస్తాయి

వేదికపై నృత్యాలను ప్రదర్శిస్తున్న కళాకారులు

తెలుగుయూనివర్సిటీ, జూన్ 8 : భారతీయ శాస్త్రీయ సంప్రదాయ నృత్యరీతులను అవపోసన పట్టిన ఔత్సాహిక కళాకారులకు ధృవ పత్రాల పంపిణీ కార్యక్రమం తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో ఆదివారం సాయంత్రం ఘనంగా జరిగింది. శివానంద లహరి సంగీత, నృత్య, ఫైన్ ఆర్ట్స్ అకాడమీ గురువు యశశ్రీ పర్యవేక్షణలో భారతీయ కళా సంస్కృతులను ప్రతిబింబించే అంశాలలో శిక్షణ పొందిన వారికి ధ్రువ పత్రాలను కేంద్ర సంగీత అకాడమీ అవార్డు గ్రహీత సురభి ఆర్.వేణుగోపాలరావు ముఖ్య అతిథిగా హాజరై అందజేశారు. కళా ప్రక్రియలు ఒత్తిడిలో ఉన్న సమాజానికి ఔషధంగా పని చేస్తాయని అన్నారు. గొప్ప కళాకారులుగా చిన్నారులను తీర్చిదిద్దుతున్న గురువుల కృషిని ప్రశంసించారు. ఈ సందర్భంగా కళాకారులు పలు అంశాలను ప్రదర్శించి ప్రశంసలు అందుకున్నారు. గురువులు శ్యామల శ్రీనివాస్, డాక్టర్ ఎం. జంపాల రాణి, కి జయశ్రీ, సంస్థ అధ్యక్షులు బి. వివేకానంద, బి. జ్యోతి పాల్గొని చిన్నారి కళాకారులను అభినందించారు.

పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్ ఎడ్యుకేషన్ కిట్ల పంపిణీ

ఖైరతాబాద్, జూన్ 8 : వాసవీ సేవా కేంద్రం ఆధ్వర్యంలో ఆదివారం లక్డీకాపూల్‌లోని సేవా కేంద్రం ఆడిటోరియంలో విద్యా సహాయ నిధి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టి. మాధవిదేవి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం 400 మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లతో పాటు ఎడ్యుకేషనల్ కిట్లను వాసవీ సేవా కేంద్రం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొల్పూరు రమేశ్, నాచం ప్రభాకర్లతో కలిసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వాసవీ సేవా కేంద్రం కోశాధికారి ఇల్లూరి నరేంద్ర కుమార్, పూర్వ అధ్యక్షులు ఆలంపల్లి రవి కుమార్, జీవితకాలపు ముఖ్య సలహాదారులు కొండ్లె మల్లికార్జున్, అశోక్ కుమార్, కానసగొట్టు రాజవేఖర్, హన్మంతరావు తదితరులు పాల్గొన్నారు.

జీహెచ్ఎంసీ కార్మికులకు చీరలు పంపిణీ

కాచిగూడ, జూన్ 8 : పేద ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో ప్రతి ఒక్కరూ పనిచేయాలని సంఘ సేవకురాలు దేవిరెడ్డి విజితారెడ్డి అన్నారు. విమలాసుధాకర్‌రెడ్డి ఫౌండేషన్ చైర్మన్ విజితారెడ్డి ఆధ్వర్యంలో ఆదివా రం కూచి కుళ్ల విమలాసుధాకర్‌రెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని బర్కత్ పుర డిపో సమీపంలో జీహెచ్ఎంసీ కార్మికులకు చీరలు, పం డ్లు, బ్రెడ్ పాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తల్లిదండ్రులకు మగవాళ్లే వర్ధవంతులు, తదితర కార్యక్రమాలు చేస్తారన్న అపోహలను ఆడవాళ్లు కూడా చేస్తారని నిరూపించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో ఫౌండేషన్ సెక్రెటరీ శ్వేత, సుశీల, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న కూచిపూడి నృత్యం

రామంతాపూర్,జూన్ 8: ఉప్పల్ మినీ శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం హిమగిరి కూచిపూడి అకాడమి,సైరా ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆర్ట్స్ సంయుక్త నిర్వహణలో కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. గణేశా కౌతం, పలుకే బంగారమాయెనా, కృష్ణ శబ్దం, కమల సులోచన, అష్టపది,మానస సంచరరే, అదివోఅల్లదిగో, చిదంబర కౌతం, తాండవ నృత్యకారి అంశాలను నాగపద్మశర్, యాశ్విత, ఆదిత్య, శాన్వి రెడ్డి,ఆశ్రిత రెడ్డి, శాన్వి ,రిషిక, చాతుర్య, పూర్వి, సునంద, ఏకాంతిక కీర్తనల ద్వారా ఆహుతులను మెప్పించారు. శ్రీ సూర్య ప్రకాష్ నట్టువాంగం, గాత్రం మతి సంగీత కల, శ్రీమతి రాజ్యలక్ష్మి, మ్రిదంగం శ్రీ సుసర్ల శర్మ, వేణువు పై శ్రీ రామ్ మోహన్ సహకరించారు. ఆశ్రిత వేముగంటి, నండూరి రామ చంద్ర రెడ్డి, మతి మాధవి, గంగాధర్, బాల సుబ్రహ్మణ్యేశ్వర శర్మ కళాకారులను అభినందించారు.

ఇంజినీరింగ్, వృత్తి విద్యా కోర్సుల ఫీజులు పెంచొద్దు

కాచిగూడ, జూన్ 8: రాష్ట్ర ప్రభుత్వం ఇంజినీరింగ్, వృత్తి విద్యా కోర్సుల ఫీజులను పెంచి పేద విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేస్తుందని జాతీయ బీసీ మహాసభ అధ్యక్షుడు రాజేందర్ పటేల్ గౌడ్ అన్నారు. ఆదివారం నింబోలిలో ఆయన మాట్లాడు తూ.. ఇంజినీరింగ్ కళాశాలల్లో ఫీజులను పెంచాలనే రెగ్యులేటరీ కమిటీ ప్రతిపాదనను ప్రభుత్వం వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదే విధంగా బి-కేటగిరి సీట్లను ఆన్ లైన్ కౌన్సిలింగ్ ద్వారా భర్తీ చేయాలని విజ్ఞప్తి చేశారు. అధిక డొనేషన్లు వసూలు చేస్తున్న ఇంజినీరింగ్ కళాశాలలను సీఎం రేవంత్ రెడ్డి తక్షణమే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. భూషణ్ భాస్కర్, డాక్టర్ ప్రశాంత్ నిమ్మర్, పులిజాల కృష్ణ, ముత్యాల్ రావు పాల్గొన్నారు.

అవుషాపూర్‌లో బోనాల సందడి

ఘట్‌కేసర్, జూన్ 8: అవుషాపూర్ గ్రామంలో బొడ్రాయిప్రతిష్ఠాపన ఉత్సవాల్లో భాగంగా ఆదివారం నిర్వహించి బోనాల పండుగలో మాజీ మంత్రి, మేడ్చ ల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామస్తులు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, సకల సంతోషాలు కలిగించేందుకు బొడ్రాయి ప్రతిష్ఠాపన దోహద పడుతుందని ఆయన తెలిపారు. మండల బీఆర్ఎస్ ప్రధా న కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బోడుప్పల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి, ఘట్‌కేసర్ మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు బండారి శ్రీనివాస్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి కొండల్ రెడ్డి, మాజీ సర్పంచ్‌లు,మాజీ ఎంపీటీసీలు, మాజీ కౌన్సిలర్లు, మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

చౌదరిగడలో వినాయక విగ్రహ ప్రతిష్ఠ

పోచారం,జూన్8: పోచారం మున్సిపాలిటీ లక్ష్మీగణపతి స్వామి ఆలయంలో ఆదివారం సతీసమేత నవగ్రహములు కీర్తి ధ్వజ స్తంభ విమాన శిఖర ప్రతిష్ఠా మహోత్సవ కార్యక్రమానికి మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు జరిపారు.ఆలయ పూజారులు మల్లారెడ్డిని సాదరంగా ఆహ్వానించి సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ అభివృద్ధికి ఒక లక్ష రూపాయల చెక్కును ఎమ్మెల్యే మల్లారెడ్డి చేతుల మీదుగా ఎస్‌వై ఆర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి,బీఆర్ఎస్ నాయకుడు సామల సందీప్‌రెడ్డి ఆలయ కమిటీ ప్రతినిధులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి, బోడుప్పల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు మంద సంజీవ రెడ్డి, ఘట్‌కేసర్ అధ్యక్షుడు బండారి శ్రీనివాస్ గౌడ్, రమాదేవి రాములు గౌడ్ పాల్గొన్నారు.

భక్తి, శ్రద్ధలతో రేణుకా ఎల్లమ్మ ప్రాణప్రతిష్ఠ

గోల్నాక శంకర్ నగర్ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, తదితరులు

గోల్నాక, జూన్ 8: గోల్నాక డివిజన్ శంకర్ నగర్ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో ఎల్లమ్మ తల్లి ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఆదివారం ఉదయం నుంచి హోమం, మహా పూర్ణాహుతితో పాటు పలు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్ హాజరై అమ్మవారికి పూజలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శంకర్ నగర్ దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. అదేవిధంగా స్థానిక కార్పొరేటర్ కార్పొరేటర్ దూసరి లావణ్యశ్రీనివాస్‌గౌడ్ హాజరై